# ఇండియన్ ఎకానమీ

## భారతదేశం - నగరీకరణ

నగరీకరణ పరిణామ దశలు

✪ లూయిస్ మమ్‌ఫోర్డ్ ప్రకారం నగరీకరణలో కింది దశలు ఉంటాయి.

1. **ఇయోపోలిస్:** ఇది గ్రామస్థాయి ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయ కార్యకలాపాలకు సంబంధించింది.
2. **పోలిస్:** పట్టణదశ. ఇక్కడ మార్కెట్ లావాదేవీలు జరుగుతాయి.
3. **మెట్రోపోలిస్:** ఇది ఒక పెద్ద నగరం. అధిక జనాభా, నానా జాతీయత, సంక్లిష్ట శ్రమ విభజన కలిగి ఉంటుంది.
4. **టైరనోపోలిస్:** జీవితం ఆడంబరాలతో నిండి, వృథా ఖర్చులు ఎక్కువై, నగరం ఆర్థిక స్థిరత్వాన్ని కోల్పోతుంది.
5. **మెగాపోలిస్:** ఇది నియంత్రణ లేకుండా పెరుగుతున్న నగరం, యంత్రీకరణకు ప్రాధాన్యం ఎక్కువ.
6. **నెక్రోపోలిస్:** దీన్ని "మరణించిన వారి పట్టణం" అంటారు. నగరం యుద్ధం, కరవు, వ్యాధులు లాంటి పరిస్థితిని ఎదుర్కోలేక ఉనికిని కోల్పోతుంది.

| దేశం | పట్టణ జనాభా |
|---|---|
| జపాన్ | 91% |
| అమెరికా | 81% |
| ఇంగ్లండ్ | 80% |
| చైనా | 53% |
| ఇండోనేషియా | 50% |
| పాకిస్థాన్ | 35% |
| ఇండియా | 31.16% |

**2013లో ఖండాలవారీ పట్టణ జనాభా:**

1. ఉత్తర అమెరికా – 81%
2. దక్షిణ అమెరికా – 82%
3. ఆసియా – 40%
4. ఆఫ్రికా – 40%

**SOWP నివేదిక – 2007**

✪ స్టేట్ ఆఫ్ ది వరల్డ్ పాపులేషన్ రిపోర్టు – 2007 (SOWP), ఐక్యరాజ్యసమితి జనాభా నిధి అంచనాల ప్రకారం ప్రపంచ జనాభాలో 50 శాతం పట్టణాల్లో నివసిస్తోంది. ఇది 2030 నాటికి 60 శాతానికి పెరగనుంది.

✪ ఐక్యరాజ్యసమితి జనాభా నిధి ప్రకారం 2000 నాటికి ప్రపంచ పట్టణ జనాభా 2.96 మిలియన్లు కాగా, 2010 నాటికి 3. 77 మిలియన్లకు పెరగనుంది.

✪ 2030 నాటికి పట్టణ జనాభా 5 బిలియన్లకు పెరగనుంది.

✪ 1980 దశకంలో 39 శాతం ఉన్న పట్టణ జనాభా 2000 నాటికి 48 శాతానికి పెరిగింది.

✪ ప్రస్తుతం ఆఫ్రికా, ఆసియా దేశాల్లో పట్టణీకరణ ప్రక్రియ వేగాన్ని పుంజుకుంది.



R-18-6-18

**తెలంగాణ - పట్టణ జనాభా**

- ✪ 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో పట్టణ జనాభా 13.61 మిలియన్లు. వీరు మొత్తం జనాభాలో 38.67 శాతం.
- ✪ హైదరాబాద్ నూరు శాతం పట్టణ జిల్లా కానీ, హైదరాబాద్ నగరం జిల్లా సరిహద్దులను దాటి, పొరుగున ఉన్న రంగారెడ్డి జిల్లాలోకి కూడా వ్యాపించింది.
- ✪ హైదరాబాద్ తర్వాత ఎక్కువగా పట్టణీకరణ చెందిన జిల్లా రంగారెడ్డి.

**భారత పట్టణీకరణ - భావనలు**

**(Urbanisation in India - Concepts)**

✪ 2011 జనాభా లెక్కల ప్రకారం పట్టణాలను 6 రకాలుగా వర్గీకరించారు.

టైర్ I - ఒక లక్ష లేదా అంత కంటే ఎక్కువ జనాభా

టైర్ II - 50,000 - 99,999

టైర్ III - 20,000 - 49,999

టైర్ IV - 10,000 - 19,999

టైర్ V - 5,000 - 9,999

టైర్ VI - 5000 కంటే తక్కువ జనాభా

**1. చట్టబద్ధ పట్టణాలు (Statutory Towns)**

- ✪ ఇవి మొదటి తరగతి పట్టణాలు.
- ✪ ఇవి సంబంధిత రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతాల చట్టరీత్యా నోటిఫై అయి ఉంటాయి.
- ✪ వీటి కిందికి మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు లాంటివి వస్తాయి.

**ఉదా:** వడోదర మున్సిపల్ కార్పొరేషన్, సిమ్లా మున్సిపల్ కార్పొరేషన్.

**2. జనాభా పట్టణం (Census Town)**

- ✪ ఇవి రెండో తరగతి పట్టణాలు.
- ✪ వీటిని 2001 జనాభా లెక్కల ప్రకారం గుర్తించారు.

**3. మెట్రోపాలిటన్ పట్టణాలు**

- ✪ వీటికి మరో పేరు మిలియన్ ప్లస్ సిటీస్.
- ✪ జనాభా ఒక మిలియన్ (10 లక్షలు) లేదా అంత కంటే ఎక్కువ ఉన్న పట్టణాలు.
- ✪ 2011 జనాభా లెక్కల ప్రకారం వీటి సంఖ్య 53.
- ✪ 2001 జనాభా లెక్కల ప్రకారం వీటి సంఖ్య 35.
- ✪ దేశంలో మొదటి మెట్రోపాలిటన్ పట్టణం - కోల్‌కతా (1901).
- ✪ దేశంలో రెండో మెట్రోపాలిటన్ పట్టణం - ముంబయి (1911).
- ✪ 1951 జనాభా లెక్కల ఆధారంగా హైదరాబాద్‌ను మెట్రోపాలిటన్ నగరంగా గుర్తించారు.

| సంవత్సరం | మెట్రోపాలిటన్ పట్టణాల సంఖ్య |
|---|---|
| 1901 | 1 |
| 1911 | 2 |
| 1951 | 5 |
| 1961 | 7 |
| 1971 | 9 |
| 1981 | 12 |
| 1991 | 23 |
| 2001 | 35 |
| 2011 | 53 |

**ఐరాస తాజా అధ్యయనం (2016)**

- ✪ 2030 నాటికి ప్రపంచంలో పట్టణ జనాభా 60% ఉండబోతోంది.
- ✪ ప్రపంచంలో ప్రస్తుత మెగా నగరాల సంఖ్య 31.
- ✪ ప్రస్తుతం (2016) భారత్‌లో మెగా సిటీల సంఖ్య – 5 (దిల్లీ, ముంబయి, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు)
- ✪ 2030 నాటికి ప్రపంచంలో మెగాసిటీల సంఖ్య 41కి చేరుతుందని అంచనా. ఇండియాలో 7 (హైదరాబాద్, అహ్మదాబాద్ అదనం).

**4. మెగాసిటీస్**

- ✪ ఒక కోటి లేదా 10 మిలియన్ల కంటే ఎక్కువ జనాభా ఉన్న పట్టణం
- ✪ ప్రస్తుతం దేశంలోని మెగాసిటీల సంఖ్య 3.

అవి: 1) ముంబయి (18.4 మిలియన్లు) – అతి పెద్ద మెగాసిటీ

2) దిల్లీ (16.3 మిలియన్లు) – రెండో మెగాసిటీ

3) కోల్‌కతా (14.1 మిలియన్లు) – మూడో మెగాసిటీ

- ✪ మెగాసిటీల జనాభా పెరుగుదల తగ్గుముఖం పడుతోంది

| మెగాసిటీ | 2001లో పెరుగుదల శాతం | 2011లో పెరుగుదల శాతం |
|---|---|---|
| ముంబయి | 30.47% | 12.05% |
| దిల్లీ | 52.24% | 26.69% |
| కోల్‌కతా | 19.60% | 6.87% |

**5. అర్బన్ అగ్లోమరేషన్ లేదా పట్టణ సముదాయాలు (UA)**

- ✪ ఒక చట్టబద్ధ పట్టణంతో పాటు దాని చుట్టుపక్కల ఉండే రెండు లేదా ఎక్కువ పట్టణాలతో కలిపి విస్తరిస్తున్నదే UA
  **ఉదా:** గ్రేటర్ ముంబయి UA, దిల్లీ UA, చెన్నై UA.
- ✪ UA అనే భావనను మొదటిసారిగా 1971 జనాభా లెక్కల్లో ఉపయోగించారు.

**6. అర్బన్ క్లస్టర్**

✪ కేంద్రస్థంగా మెట్రోపాలిటన్ నగరం లేకుండా ఏర్పడే పట్టణమే అర్బన్ క్లస్టర్.

**ఉదా:** ధన్‌బాద్ – ఇది 8 టైర్ I పట్టణాలతో ఏర్పడింది.

**7. అర్బన్ షాడో**

✪ పెద్ద పట్టణానికి 75 కి.మీ వ్యాసార్ధం వరకు ఎలాంటి పట్టణం లేకపోవడం.

**ఉదా:** హైదరాబాద్, నాగ్‌పూర్, జయపుర (జైపూర్)

| పట్టణ రకం | 2001 | 2011 |
|---|---|---|
| 1. చట్టబద్ధ పట్టణాలు (Statutory) | 3799 | 4041 |
| 2. జనాభా పట్టణాలు (Census) | 1362 | 3894 |
| 3. UA (పట్టణ సముదాయాలు) | 384 | 475 |

Note: Statutory Towns 242 పెరగగా, Census towns 2532 పెరిగాయి.

**8. UNO మెగా నగరం**

✪ కోటి జనాభా ఉన్న నగరాలు **ఉదా:** ముంబయి, దిల్లీ, కోల్‌కతా

✪ మొదటి జనాభా లెక్కల సేకరణలో (1872) పట్టణ జనాభా: 8.7%

✪ మొదటి జనాభా లెక్కల సేకరణలో (1872) పట్టణాల సంఖ్య: 16

✪ దేశంలో పట్టణ జనాభా 2 సందర్భాల్లో తగ్గింది (స్వాతంత్ర్యం రాకముందు) అవి:

1) 1911 జనాభా సేకరణకు ముందు దేశంలో ప్లేగు వ్యాధి ప్రబలినప్పుడు

2) 1931 – 41, 1941 – 51 మధ్యకాలంలో రెండో ప్రపంచ యుద్ధం, దేశ విభజన సందర్భంలో

**9. పట్టణ జనాభా పెరుగుదల – ధోరణులు**

✪ ఒక అంచనా ప్రకారం 2030 నాటికి పట్టణ జనాభా: "59 కోట్లు" (590 మిలియన్లు)

✪ పట్టణీకరణ అధికంగా జరుగుతున్న ప్రాంతాలు:

1) మైదానాలు, పారిశ్రామిక, వాణిజ్య ప్రాంతాలు

2) తీర ప్రాంతాలు

3) వనరులు అధికంగా ఉన్న ప్రాంతాలు

✪ పట్టణీకరణ అల్పంగా జరుగుతున్న ప్రాంతాలు: కొండ, గిరిజన ప్రాంతాలు.

✪ దేశంలో అధిక పట్టణీకరణ జరుగుతున్న కేంద్రపాలిత ప్రాంతాలు: న్యూదిల్లీ (97.5%), చండీగఢ్

✪ దేశంలో అల్ప పట్టణీకరణ నమోదవుతున్న కేంద్రపాలిత ప్రాంతాలు: అండమాన్, నికోబార్‌దీవులు, దాద్రానగర్ హవేలీ

✪ మొత్తం పట్టణ జనాభాలో 42% మంది ముంబయి, దిల్లీ, కోల్‌కతాలోనే ఉన్నారు.

✪ అత్యధిక పట్టణ జనాభా శాతం నమోదైంది: 1981 (46.12%)

✪ ప్రపంచంలో వివిధ దేశాలతో పోలిస్తే భారత్‌లో పట్టణీకరణ తక్కువగా ఉంది.

✪ దేశంలో అధిక పట్టణ జనాభా ఉన్న రాష్ట్రాలు:

1. మహారాష్ట్ర (13.5%)

2. ఉత్తర్ ప్రదేశ్ (11.8%)

3. తమిళనాడు (9.3%)

✪ దేశంలో అల్ప పట్టణ జనాభా ఉన్న రాష్ట్రాలు:

1. సిక్కిం (0.1%)

2. అరుణాచల్ ప్రదేశ్ (0.1%)

3. మిజోరాం (0.1%)

✪ అధిక పట్టణ జనాభా ఉన్న కేంద్రపాలిత ప్రాంతం: న్యూదిల్లీ

✪ అల్ప పట్టణ జనాభా ఉన్న కేంద్రపాలిత ప్రాంతం: లక్షద్వీప్.

✪ అధిక పట్టణ జనాభా శాతం ఉన్న రాష్ట్రాలు:

1. గోవా (62.2%)

2. మిజోరాం (52.1%)

3. తమిళనాడు (48.4%)

4. కేరళ (47.7%)

✪ అల్ప పట్టణ జనాభా శాతం నమోదైన రాష్ట్రాలు:

1. హిమాచల్ ప్రదేశ్ (10%)

2. బిహార్ (11.3%)

3. అసోం (14.2%)

✪ అధిక పట్టణ జనాభా పెరుగుదల రేటు

(2001 – 2011) నమోదైన రాష్ట్రాలు:

1. సిక్కిం (153%)    2. కేరళ (93%)

✪ దక్షిణాది రాష్ట్రాల్లో పట్టణ జనాభా:

1. తమిళనాడు (48.4%)

2. కేరళ (47.7%)

3. కర్ణాటక (38.6%)

**10. అక్షరాస్యత**

✪ 2011 జనాభా లెక్కల ప్రకారం పట్టణ అక్షరాస్యత: 84.88% (2001లో 79.92%)

పురుష అక్షరాస్యత: 89.67%

స్త్రీల అక్షరాస్యత: 79.92%

✪ పట్టణ అక్షరాస్యత ఎక్కువగా ఉండటం వల్ల మానవ వనరులు అభివృద్ధి చెందుతాయి.

✪ పట్టణంలో సామాజిక అవగాహన, రాజకీయ చైతన్యం ఎక్కువ.

www.eenadupratibha.net

**11. అధిక పట్టణీకరణ (Over Urbanisation)**

✪ ఒక పట్టణం శక్తి, సామర్థ్యాల కంటే అధికంగా పట్టణీకరణ జరగడం.

**ఉదా:** న్యూదిల్లీ, హైదరాబాద్, ముంబయి, కోల్‌కతా

**12. ఉప-పట్టణీకరణ (Sub- Urbanisation):**

✪ ఒక పట్టణ పరిసర ప్రాంతాల్లోని వివిధ గ్రామాలు కూడా పట్టణీకరణలో భాగస్వాములు కావడం.

**ఉదా:** న్యూదిల్లీ, హైదరాబాద్.

| సంవత్సరం | పట్టణాల సంఖ్య | పట్టణ జనాభా పెరుగుదల శాతం | పట్టణ జనాభా శాతం | పట్టణ జనాభా |
|---|---|---|---|---|
| 1901 | 1827 | 2.58 | 10.84% | – |
| 1951 | 2843 | 6.24 | 17.3% | 41.42% |
| 1991 | 4689 | 21.7 | 25.7% | 36.47% |
| 2001 | 5161 | 28.5 | 27.81% | 31.13% |
| 2011 | 7935 | 37.7 | 31.16% | 31.8% |

✪ 2011 జనాభా లెక్కల ప్రకారం పట్టణం లేదా పట్టణ ప్రాంతం అంటే...

1) మున్సిపాలిటీ లేదా కార్పొరేషన్ లేదా కంటోన్మెంట్ లేదా నోటిఫైడ్ ప్రదేశం.

2) జనాభా రీత్యా కనీసం 5000 మంది ఉన్న ప్రదేశం.

3) కనీసం 75% పురుషులు వ్యవసాయేతర రంగాల్లో పనిచేయడం.

4) జనసాంద్రత కనీసం చ.కి.మీ.కి 400 ఉండటం.

**నోట్:** రామ్‌చంద్రన్ అభిప్రాయం ప్రకారం 50% లేదా అంత కంటే ఎక్కువ శాతం జనాభా వ్యవసాయేతర కార్యకలాపాల్లో ఉండే ప్రాంతం.

**రచయిత: దాసరి రాజేందర్**

www.eenadupratibha.net